## 47- చెట్లు, తోటల పెంపకము యొక్క ఘనత

عن جابر ﷺ : أن رسول الله ﷺ دخل على أم مبشِّر الأنصارية في نخل لها فقال لها النبي ﷺ: من غرس هذا النخل أمسلم أم كافر؟ فقالت: بل مسلم، فقال: **لا يغرس رجل مسلم غرسا ولا يزرع زرعا فيأكل منه إنسان ولا دابة ولا شيء إلاّ كانت له صدقةٌ**

జాబిర్ రజియల్లాహు అన్హు కథనం: ప్రవక్త ﷺ ఉమ్మె ముబష్షిర్ అన్సారియ రజియల్లాహు అన్హా గారి తోటలోకి వెళ్ళారు. "**ఈ ఖర్జూరపు చెట్టు ఎవరు నాటారు? ముస్లిమా లేక అవిశ్వాసియా?**" అని అడిగారు. ఆమె ముస్లిమని చెప్పింది. అప్పుడు ప్రవక్త ﷺ ఇలా చెప్పారుః "**ఎవరైనా ముస్లిం ఏదైనా ఒక చెట్టు నాటి లేదా పొలంలో ఏదైనా పంట వేస్తే అందులో మనుషులుగాని, పశువులుగాని లేదా ఇంకేదైనా తిన్న పక్షంలో అది అతని తరఫున సదఖా (దానము) అవుతుంది**". (ముస్లిం).

عن جابر ﷺ قال: قال رسول الله ﷺ: **ما من مسلم يغرس غرسا إلا كان ما أُكِل منه له صدقة وما سُرِقَ منه له صدقة وما أَكل السبع منه فهو صدقة وما أَكلت الطير فهو له صدقة ولا يرزؤه أحد إلاّ كان له صدقةٌ**

ప్రవక్త ﷺ ఉపదేశించారని, జాబిర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః "**ఎవరయినా ముస్లిం ఒక మొక్క నాటిన తరువాత దాని నుంచి ఎవరైనా తిన్నచో అది అతనికి సదఖా అగును. ఎవరయినా దొంగలించినా అది అతనికి సదఖా అగును. పశువులు తిన్నా అది అతనికి సదఖా. పక్షులు తిన్నా అది అతనికి సదఖా అగును. ఇంకా ఎవరయినా తీసుకున్నందున అందులో తరిగినచో అదీ అతనికి సదఖా అగును**". (ముస్లిం).

### విశేషాలుః

1- చెట్లు నాటుట. తోటలు పెంచుట ఘనతగల విషయం.

2- మనుషులు, పశువులు ఆ చెట్ల నుండి, తోటల నుండి ఏది తిన్నా, నాటిన వ్యక్తికి మాత్రం సదఖా (పుణ్యం లభించును).